క్లుప్తంగా

విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి


పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ధనవిజయలక్ష్మి

నడిగూడెం : పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.ధనవిజయలక్ష్మి కోరారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన పాజిటీవ్ పేరెంటింగ్, రీడింగ్ లైబ్రరీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ వసంత, రేణుక, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ


యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామానికి చెందిన ఒగ్గు లింగయ్య, దోసపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు సద్దల యాదగిరి ఇటీవల మృతి చెందారు. దీంతో మృతుల కుటుంబాలను మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనిత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, సర్పంచ్‌లు రాయిలి లక్ష్మి, దొంగరి సుధాకర్, ఎంపీటీసీ గద్దల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ పాఠశాలల క్రికెట్ పోటీలు ప్రారంభం

కోదాడఅర్బన్ : విద్యార్థులకు చదువుతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు కీలకమైనవని కోదాడ ఎంఈఓ ఎండీ సలీం షరీఫ్ అన్నారు. జాతీయ విద్యాదినోత్సవం, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కోదాడలోని కేఆర్‌ఆర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను ప్రారంభించారు. కోదాడ క్రికెటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో ఆయా ప్రాంతాల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ హామీ హర్షణీయం

మునగాల : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరునెలల తర్వాత రాష్ట్రంలో బీసీ డీలో ఉన్న ముదిరాజ్ కులాన్ని బీసీ ఏకు మార్చేందుకు సిద్ధంగా ఉన్నామని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తన ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డిలో చేసిన ప్రకటన హర్షణీయమని మత్స్య సహకార సంఘం మునగాల మండల చైర్మన్ పిట్టల శ్రీను, బీసీ సంఘం మండల అధ్యక్షుడు చింతకాయల నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. బీసీలకు స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్‌ను 23 శాతం నుంచి 42 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వారు స్వాగతించారు. బీసీలకు తగిన న్యాయం జరగాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా బీసీలంతా ఐక్యంగా ఉండాలని వారు కోరారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కంటు శ్రీను, వెంకట్రామనర్సయ్య, గోపి, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఆలయానికి వితరణ

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీ పార్వతీ భీమలింగేశ్వర స్వామి దేవాలయానికి పట్టణానికి చెందిన వట్టికూటి వెంకటేశ్వర్లు- పద్మ దంపతులు శనివారం ప్లాస్టిక్ పీటలను ఆలయ అర్చకులు రవికి అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, రమేష్, శివ, రాము, సాయి, సిద్దు, మధు, గురవయ్య పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే..

హుజూర్‌నగర్ : రాజకీయ లబ్ధి కోసమే ఎస్సీ వర్గీకరణ అంశం తెరపైకి తీసుకువస్తున్నారని పీవీ రావు మాల మహానాడు నాయకులు అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాజకీయ లబ్ధి కోసం ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తీసుకువస్తే మాలలు మొత్తం ఐక్యమై రాజకీయ పార్టీలకి గుణపాఠం చెబుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు నరసింహ, మౌర్య, కోటేశ్వరరావు, స్వరూప, జ్యోతి, సాల్మన్ రాజ్, నాగార్జున, నరేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చేయూత

అర్వపల్లి : మోతె మండల పరిధిలోని నామవరం గ్రామానికి చెందిన కస్తూంతరెడ్డి వాసుదేవరెడ్డి కుటుంబీకులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండటంతో జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌డ్డి–డాక్టర్ గీత దంపతులు శనివారం వారికి బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

'గ్యారంటీ'లపై విస్తృతంగా ప్రచారం చేయాలి

- ఎంపీ, కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


కోదాడరూరల్: ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పక్కన చందర్‌రావు, పద్మావతి

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారంటీ పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని హుజూర్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం చింతలపాలెం మండలం రెబల్లే గ్రామ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్, కోఆప్షన్ మెంబర్ చల్లా రాజశేఖరరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ అతీరాజు నర్సింహారావు, గొరెముచ్చు లక్ష్మీనరసయ్య, గోపి, భాస్కర్, దోమ నాగరాజు, అనిల్, తమ్మవరంనకు చెందిన యారబోలు అంజిరెడ్డిలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, ఉస్తెల సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ సునామీ రాబోతోంది

కోదాడరూరల్ : రాష్ట్రంలో కాంగ్రెస్ సునామీ రాబోతుందని, తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమైందని ఎంపీ, హుజూర్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమారెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి, అరాచకాలను చూసి అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ, హుజూర్‌నగర్‌లో తమకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు అవినీతికి తెరలేపి డబ్బే లక్ష్యంగా పని చేస్తున్నారని, ఈ ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం చెబుదామన్నారు. 2014 వరకు రాష్ట్రంలో టీడీపీ బలంగా ఉందని, క్రమశిక్షణ కలిగిన పార్టీ టీడీపీ అని ఆయన అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీకి తగిన ప్రాధాన్యం కల్పిస్తామని తెలిపారు. తాము అన్ని రకాలుగా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఒరుగంటి ప్రభాకర్, జనపనేని కృష్ణారావు, లక్ష్మీనారాయణరెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, వంగవేటి రామారావు, టీడీపీ, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.


హుజూర్‌నగర్ : పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హామీల అమలులో ప్రభుత్వం విఫలం


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంజీనాయక్

మఠంపల్లి : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి ప్రజలకు అందించనున్న ఆరు గ్యారంటీ పథకాలపై మండలంలో విస్తృతంగా ప్రచారం చేసి ఎమ్మెల్యే అభ్యర్థి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల ఎన్నికల ఇన్‌చార్జ్‌లు ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్‌రెడ్డి, గరిడేపల్లి మాజీ జెట్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్‌లు కోరారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ అరుణాసైదులు, డీసీసీ నాయకులు ఎంఎంయాదవ్, నాగరాజు, నిజాం, అప్పారావు, మహాలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్, వైస్‌చైర్మన్‌లు రామచంద్రయ్య, బాబునాయక్, భీముడునాయక్, బాలకృష్ణగౌడ్, బీవీటీనాయక్, శ్రీనివాస్‌గౌడ్, దుర్గయ్యగౌడ్, తదితరులు ఉన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం


అన్నదాన కార్యక్రమానికి హాజరైన మాలధారులు

మునగాల : మండల కేంద్రం శివారులో గల శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయం ఆవరణలో శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 250 మంది అయ్యప్ప మాలధారులు పాల్గొన్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి తెలిపారు. అన్నదానానికి వంగవేటి విజయచందన, గోపిరెడ్డి సాగర్‌రెడ్డి, గోపిరెడ్డి భీమ్‌రెడ్డిలు సహకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు వల్లోజు వెంకన్న, కుందూరు పుల్లారెడ్డి, తంగెళ్ల సాంబ, బొబ్బిలి సంజీవరెడ్డి, కొమ్ము ఈదారావు, రచ్చా శ్రీనివాస్, గాయం శ్రీనివాసరెడ్డి, అక్కినేపల్లి శ్రీనివాస్, జల్లా రాంబాబు, జెల్లా పెద్ద వీరస్వామి పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


వేడుకల్లో విద్యార్థులతో ఉపాధ్యాయులు

మునగాల : మండల కేంద్రంలోని ది మునగాల పబ్లిక్ స్కూల్‌లో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. తాము ఎంచుకొన్న పాత్రలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. మినిస్టర్ పాత్రలో వర్షిత, ఎమ్మెల్యేగా లెనిన్, కలెక్టర్‌గా మనీషా, ఎండీఓగా తాప్సి, డీఈఓగా నందిని, ప్రిన్సిపాల్‌గా అరుణ్‌సాయి వ్యవహరించారు. వేడుకల్లో పాఠశాల చైర్మన్ గడ్డం కవిత, ప్రిన్సిపాల్ మొగిలిచర్ల వీరయ్య, ఉపాధ్యాయులు సైదాబాబు, యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని 7వ వార్డులో హుజూర్‌నగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి శనివారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను నిత్యం నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై ఉద్యమిస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బాల వెంకటేశ్వర్లు, బీజేపీ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

పాఠశాలల్లో దీపావళి వేడుకలు


దీపాలతో తమ పాఠశాల పేరును అలంకరిస్తున్న న్యూవిజన్ పాఠశాల విద్యార్థులు

కోదాడఅర్బన్ : పట్టణంలోని ఎస్‌ఆర్‌ఎం పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరకాసురుని దహన కార్యక్రమం నిర్వహించి, దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యూ విజన్ పాఠశాలలో..

పట్టణంలోని న్యూ విజన్ స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి దీపాలు వెలిగించారు. వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ కార్తీ క్‌రాజా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఎస్‌ఆర్‌ఎమ్ పాఠశాలలో నరకాసుర దహన కార్యక్రమం నిర్వహిస్తున్న విద్యార్థులు

ఆర్థికసాయం అందజేత

నూతనకల్ : మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన మరికంటి మనీషా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బీఆర్‌ఎస్ నాయకులు శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ సర్పంచ్ చూడి లింగారెడ్డి 50కేజీల బియ్యం, పన్నాల సైదిరెడ్డి రూ. 5వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చెవగాని యాదగిరి, మరికంటి సైదులు, పల్సా శ్రీహరి, రజినీకాంత్, సుధాకర్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు టీకాలు

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్‌లో శనివారం 400 గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకాలు వేశారు. ప్రభుత్వం అందించే ఈ టీకాలను పెంపకందారులు తప్పకుండా వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్ కోరారు. ఈ కార్యక్రమంలో వీఎల్‌ఓ కేఎస్‌ఎస్. పద్మ, సిబ్బంది యాకయ్య, యాదగిరి, పెంపకందారులు చెవుల మల్లయ్య, బొల్లం చంద్రయ్య, ఉగ్గం చంద్రయ్య, బొల్లం లచ్చయ్య పాల్గొన్నారు.

బీసీలు ఐక్యతతో ముందుకెళ్లాలి


నియామక పత్రాలు అందుకుంటున్న బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

నేరేడుచర్ల : బీసీలు ఐక్యతతో ముందుకెళ్లి తమ హక్కులను సాధించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ధనుంజయనాయుడు అన్నారు. శనివారం నేరేడుచర్లలో జరిగిన సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా ఖమ్మంపాటి కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బొలిశెట్టి మధువర్మ, జిల్లా సహాయ కార్యదర్శిగా అంబటి నాగేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడిగా నరేష్, కోశాధికారిగా మన్నెం సురేష్‌నాయుడు, జనరల్ సెక్రటరీలుగా బొల్లం గోపి, చెనగోని విజయ్‌కుమార్‌లుగా నియమించారు. ఈమేరకు వారికి ఆయన నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చింతల శ్రీకాంత్, చిలకరాజు శ్రీను, రావుల సత్యం, సిరికొండ శివ తదితరులు ఉన్నారు.

చరిత్ర ఘనం.. పునర్నిర్మాణంపై నిర్లక్ష్యం


సిరిపురంలో శిథిలావస్థలో ఉన్న 200 ఏళ్ల నాటి రంగనాయకస్వామి ఆలయం

నడిగూడెం : మండల పరిధిలోని సిరిపురం సమీపాన దాదాపు 200 ఏళ్ల నాటి శ్రీ రంగనాయకస్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. గత 30 సంవత్సరాలుగా ఆలయంలో దీపారాధన చేపట్టడం లేదు. దీంతో ఆ ఆలయ పునర్నిర్మాణం పనులు చేపట్టేందుకు దేవాదాయ శాఖ నుంచి రూ.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులు మంజూరై దాదాపు ఆరు నెలలు కావస్తుంది. అయినా నేటికీ పునర్నిర్మాణ పనులు చేపట్టలేదు. సంబంధిత అధికారులు స్పందించి ఎంతో చరిత్ర ఉన్న ఈ దేవాలయ పునర్నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉత్తమ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు

నేరేడుచర్ల : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు కోరారు. శనివారం ఆయన నేరేడుచర్లలో నిర్వహించిన సీపీఐ ప్రజా సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ పార్టీలు ఎన్నికల్లో లోపాయికార ఒప్పందం కుదుర్చుకున్నాయని, వారిని ఓడించేందుకే సీపీఐ కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుందని తెలిపారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. సమావేశంలో సీపీఐ నాయకులు రావుల సత్యం, చిలకరాజు శ్రీను, లక్ష్మి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, జానయ్య, వెంకన్న, మంగమ్మ తదితరులు ఉన్నారు.

అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి

- బీఆర్‌ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్

చిలుకూరు : ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని, మరోమారు తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు. శనివారం మండలంలోని పోలేనిగూడెం, బేతవోలు, ఆచార్యులగూడెం, చెన్నారిగూడెం, జెర్రిపోతులగూడెం, కొమ్ముబండ తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీనాయక్, సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్ బాషం సైదులు, అక్కినపల్లి జానకీరామాచారి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

నడిగూడెం : మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన పలువురు యువకులు శనివారం కోదాడలో జరిగిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

- బీఆర్‌ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి


హుజూర్‌నగర్ : బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో బీఆర్‌ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

నేరేడుచర్ల : రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దిర్శించర్ల, రామాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, సురేష్‌బాబు, మున్సిపల్ చైర్మన్ జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్, వైస్ ఎంపీపీ లక్ష్మీనారాయణ, అప్పిరెడ్డి, కౌన్సిలర్లు బాషా, సాయి, సర్పంచ్ మాధవి ఉన్నారు.

సైదిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరికలు

హుజూర్‌నగర్ : వివిధ మండలాలకు చెందిన పలువురు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. చేరిన వారిలో వేపల సింగారంనకు చెందిన కర్నాటి వెంకట్‌రెడ్డి అలింగాపురం గ్రామానికి చెందిన అమరవరపు రవి, కప్పలకుంటతండా మాజీ ఉప సర్పంచ్ బాబు తదితరులు ఉన్నారు.

తెలంగాణ అన్ని రంగాల్లో నంబర్ వన్

హుజూర్‌నగర్ : సీఎం కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో నంబర్ వన్ అయిందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సైదిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం వివిధ మండలాలకు చెందిన పలువురు సైదిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు డాక్టర్ గట్టు శ్రీకాంత్‌రెడ్డి, జీవీఆర్, జయబాబు, సైదిరెడ్డి, సైదులు, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, అమర్‌నాథ్‌రెడ్డి, నాగేశ్వరరావు, రామారావు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల అభివృద్ధే బీఎస్పీ లక్ష్యం


అమరవరంలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బీఎస్పీ అభ్యర్థి రాపోల్ నవీన్

హుజూర్‌నగర్‌రూరల్ : నిరుపేదల అభివృద్ధే బహుజన సమాజ్ వాది పార్టీ లక్ష్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాపోల్ నవీన్ అన్నారు. శనివారం మండలంలోని అమరవరంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. బీఎస్పీ సామాన్యుడి పార్టీ అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేస్తుందని తెలిపారు. పేదలకు, ధనికులకు మధ్య జరిగే పోరాటంలో పేదలది పైచేయి కావడానికి ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని ఓటరులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండమీది నర్సింహారావు, పెద్దపంగు ఉపేందర్, రామస్వామి, వెంకటేశ్వర్లు, కృష్ణవేణి, నాగార్జున, పవన్, సతీష్, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రం అప్పులపాలు


పార్టీలో చేరిన వారితో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, తదితరులు

మోతె : బీఆర్‌ఎస్ పదేండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు అయిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి ఆరోపించారు. శనివారం మండలంలోని నామవరం గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముప్పాని ఆశ, జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ మైనంపాటి గుర్వారెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మాత్యనాయక్, ఉర్లుగొండ సర్పంచ్ అనీత వెంకటేశ్వర్లు, కామళ్ల కోటయ్య, యల్లయ్య, దుర్గయ్య, ఎంపీటీసీ దైద పున్నమ్మ శ్రవణ్, మాజీ ఎంపీటీసీ శ్రీను, మాజీ సర్పంచ్ మట్టిపెల్లి వెంకన్న, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చూడాలి

ఆత్మకూర్ (ఎస్) : సమాజంలో, కుటుంబంలో ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా చూడాలని, ఆడపిల్లల్లో ఆత్మ స్థైర్యం పెంచేలా వారికి మద్దతుగా నిలువాలని ఎంవీ ఫౌండేషన్ రాష్ట్ర సమన్వయకర్త భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువజన సంఘాలకు జెండర్ సమానత్వంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆడపిల్లలపై ఉన్న ఆంక్షలు తొలగించేందుకు యువజన సంఘాలు కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ మండల ఇన్‌చార్జ్ వత్సవాయి లలిత, పవన్, వెంకటేష్, చైతన్య, నితిన్, నాగరాజ్, రాజకుమార్, గోపాల్ రెడ్డి, మల్లేష్, నవీన్, సతీష్, విష్ణు, మహేష్, విజయ్, ఎంవీ ఫౌండేషన్ ఆర్గనైజర్లు నాయిని సైదులు, అలివేల, జయలలిత తదితరులు పాల్గొన్నారు.

- గ్రామాల్లో వరికోత మిషన్ల కొరత
- ఇదే అదునుగా ధరలు పెంచిన మిషన్ల యజమానులు
- వాతావరణంలో మార్పులతో ఆందోళన చెందుతున్న రైతాంగం

వరి కోతలు ప్రారంభం


వరి పంట కోస్తున్న మిషన్

హుజూర్‌నగర్‌రూరల్ : కమ్ముకొస్తున్న మబ్బులు రైతుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. ఏ క్షణంలో వరుణుడు తన ప్రతాపాన్ని చూపుతాడో నన్న భయంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రస్తుతం రైతులు బోరు, బావుల కింద సాగు చేసిన వరి పంటలు కోత దశకు వచ్చాయి. పలుచోట్ల వరికోతలు కూడా ముమ్మరం సాగుతున్నాయి. కానీ రైతులకు కూలీలు, మిషన్ల కొరత తీవ్రంగా ఏర్పడడంతో ఇబ్బందులు పడుతున్నారు. దీనిని అదునుగా భావించిన వరికోత మిషన్ల యజమానులు వరికోతలకు ధరలను పెంచేశారు.

మిషన్ ధరలు పైపైకి..

హుజూర్‌నగర్ మండలంలో ఈ సీజన్‌కు గాను రైతులు సుమారు 20 వేల ఎకరాల్లో వరిసాగు చేశారు. అయితే 87.600 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. అన్ని గ్రామాల్లో ఇప్పటికే వరికోతలను ముమ్మరం చేశారు. మిషన్లు దొరకక రైతులు ఇబ్బందికి గురవుతున్నారు. గతంలో ఎకరం వరికోతకు గంటకు మిషన్ ధర రూ. 19 వందలు ఉండగా ప్రస్తుతం రూ. 24 వందల నుంచి ఆ పైనే తీసుకుంటున్నారు. రైతులు అకాల వర్షాల దృష్ట్యా ధర ఎక్కువ చెల్లించైనా మిషన్లు తెచ్చుకొని వరి కోయిస్తున్నారు. పెరిగిన ధరలతో తమకు ఏమి మిగిలే పరిస్థితి లేదని అన్నదాతలు వాపోతున్నారు. వరికోతలు, నాట్లు తదితర వ్యవసాయ పనులను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉపాధి హామీ పథకంతో లబ్ధిచేకూరేలా చూడాలి



వ్యవసాయ పనులను ఉపాధి హామీ పథకం ద్వారా చేయించాలి. ఫలితంగా రైతులకు లబ్ధి చేకూరుతుంది. వరినాట్లు వేయడం, వరికోత యంత్రాలకు చెల్లించే మొత్తాన్ని ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు అందించాలి.

– సాముల బ్రహ్మారెడ్డి, రైతు, వేపలసింగారం

రైతులపై భారం తగ్గించాలి



ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేసి రైతులపై భారం తగ్గించాలి. వరి సాగులో నాట్లు, వంట కోత తదితర పనులకు ఉపాధి హామీ ద్వారా ప్రభుత్వం నుంచి రైతులకు చెల్లింపులు జరిగేలా చూడాలి. ఈ విషయమై సీపీఎం ఎంతో కాలంగా పోరాడుతోంది. వచ్చే సీజన్ నుంచైనా అమలు చేయాలి.

– హుస్సేన్, సీపీఎం మండల కార్యదర్శి